బలమైన నాయకత్వం వైఎస్సార్ సీపీ సొంతం

- కష్టించి పనిచేస్తే విజయం తథ్యం
- గోపిని గెలిపించి సీఎం జగన్‌కి బహుమతిగా ఇవ్వాలి
- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎంపీ మిథున్‌రెడ్డి


ఎంపీ మిథున్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: బలమైన నాయకత్వం వైఎస్సార్ సీపీకి ఉందని, కార్యకర్తలు కష్టించి పనిచేస్తే పాలకొల్లులో సునాయాసంగా విజయం సాధించవచ్చని వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లా ఇన్‌చార్జ్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. పాలకొల్లు అడబాల గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, చింతలపూడి, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎంపీపీ సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, డీటీడీసీ బాబు, పార్టీ మండల కన్వీనర్లు ఎం మైఖేల్‌రాజు, చందక సత్తిబాబు, పొత్తూరి బుచ్చిరాజు, కలిదిండి గణపతిరాజు, చిట్టూరి ఏడుకొండలు, ఎంఎస్ వాసు, పార్శి వెంకటరత్నం, గవర, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సత్తా చాటాలి

పాలకొల్లులో ఎస్సీ, బీసీల బలం ఎక్కువ. అధిష్టానం గుర్తించి గుడాల గోపిని అభ్యర్థిగా నిలబెట్టింది. గోపిని గెలిపించి దళిత, బహుజనుల సత్తా చాటాలి. పార్టీ కార్యకర్తలు మనస్పర్థలు వీడి గుడాల గోపిని గెలిపించి సీఎం జగన్‌కి గిఫ్ట్‌గా ఇవ్వాలి. ఎంపీ మిథున్‌రెడ్డి ట్రబుల్ షూటర్‌గా పనిచేస్తారు. సమస్యలను చక్కదిద్దడంలో బాగా పని చేస్తున్నారు.
– మార్గాని భరత్‌రామ్, ఎంపీ

పాలకొల్లు ఓటర్లు విజ్ఞులు


పాలకొల్లు ఓటర్లు రాజనీతితో ఆలోచించే విజ్ఞులు. సీఎం జగన్ ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేశారు. దళిత, బహుజనులు రాజ్యాధికారం కోరుకుంటున్నారు. ఎదిగే కొద్దీ ఒదిగే గుణం ఉన్న వ్యక్తి పాలకొల్లు ఇన్‌చార్జ్ గుడాల గోపి. అతన్ని మంచి మెజార్టీతో గెలిపిస్తే సీఎం జగన్ పాలకొల్లుని ప్రత్యేకంగా చూసుకుంటారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ఇబ్బంది లేకుండా ఎంతో చాకచక్యంతో ప్రభుత్వాన్ని సీఎం జగన్ నడిపిస్తున్నారు. – పిల్లి సుభాష్‌చంద్రబోస్, రాజ్యసభ సభ్యులు

దేశం చూపు ఏపీ వైపు


ఏపీలో అమలు జరుగుతున్న నవరత్నాల సంక్షేమ పథకాల అమలు తీరును దేశం అంతా చూస్తోంది. పేదల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ధైర్యంగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరిగిందని విశ్వసిస్తేనే ఓటు వేయమని సీఎం జగన్ అడుతున్నారు.
– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్

గడప గడపకి వెళ్లాలి


కార్యకర్తలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. 2009లో మెగాస్టార్ చిరంజీవిని ఓడించారని గుర్తు పెట్టుకోవాలి. అదే కేడర్ ప్రస్తుతం పనిచేస్తోంది. నూతన ఇన్‌చార్జ్ గుడాల గోపి ప్రతీ గడపకు వెళ్లాలి. ప్రస్తుతం అన్ని సామాజిక వర్గాలు సీఎం జగన్ వెంట ఉన్నారు. అతి నమ్మకం పెట్టుకోవద్దు.
– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు

సీఎం జగన్‌కి రుణపడి ఉంటా


పాలకొల్లులో నాలుగేళ్ల ఇన్‌చార్జ్‌గా పనిచేశా. డీసీసీబీ చైర్మన్, జెడ్పీ చైర్మన్ పదవులతో పాటు ఎమ్మెల్సీగా నన్ను ఎంపిక చేశారు. సీఎం జగన్‌కి జీవితాంతం రుణపడి ఉంటా. గుడాల గోపి విజయానికి నా శక్తి మేరకు పని చేస్తా. సీఎం జగన్ వెంటే ప్రజలు ఉన్నారు.
– కవురు శ్రీనివాస్, ఎమ్మెల్సీ, పాలకొల్లు

ఎమ్మెల్యే నిమ్మలను ఓడిస్తాం


పాలకొల్లులో నాయకులంతా సమిష్టిగా పని చేసి ఎమ్మెల్యే నిమ్మలను ఓడిస్తాం. నిమ్మల దుష్ప్రచారాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కేడర్ తిప్పి కొడుతున్నారు. నామినేటెడ్, పార్టీ పదవుల్లో దళిత, బడుగు, బలహీనవర్గాలకు సీఎం జగన్ ఎంతో మేలు చేశారు.
– మేకా శేషుబాబు, టీటీడీ బోర్డు మెంబర్

క్లుప్తంగా

మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ


గొల్లవానిచెరువులో మహిళలకు కుట్టుమెషీన్లు అందజేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: సమాజంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు సభ్యులు అభినందనీయులని నరసాపురం డీఎస్పీ కె రవి మనోహరాచారి అన్నారు. మండలంలోని గొల్లవానిచెరువులో గురువారం మహిళలకు కుట్టుమెషీన్లు పంపిణీ చేసి మాట్లాడారు. రోటరీ మాజీ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూ.6 లక్షల వ్యయంతో మొదటి దఫాలో 27 మందికి కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. రెండో దఫాలో 45 మందికి కుట్టు మెషీన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, ఉపసర్పంచ్ బోళ్ల రామకృష్ణ, రోటరీ సభ్యులు మద్దాల వాసు, యిమ్మిడి రాజేష్, ముత్యాల రామారావు, చందక రాము, పెనుమాక రామ్మోహనరావు, రావాడ సతీష్, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, సలాది రామచంద్రరావు, కఠారి నాగేంద్ర, కానూరి ప్రభాకరరావు, ప్రముఖ న్యాయవాది గంధం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణచంద్రరావుకు సత్కారం


పూర్ణచంద్రరావుకు మొక్కను జ్ఞాపికగా అందిస్తున్న మత్స్యకార యువకులు


మొగల్తూరు: రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావును ఇటీవల జాతీయ మత్స్యకార సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించారు. గురువారం మొగల్తూరు వచ్చిన ఆయనను జాతీయ మత్స్యకార సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు అశోక్ కుమార్, జిల్లా వైఎస్సార్ సీపీ కార్యదర్శి సంఘాని లక్ష్మణరావు, పొన్నమండ శ్రీనివాసరావు, జల్లి ఏడుకొండలు, కొండేటి లాజర్, అశోక్, దిలీప్ సన్మానించారు.

కంప్యూటర్ల వితరణ


తహసీల్దారు కార్యాలయానికి కంప్యూటర్లు అందిస్తున్న గ్రామ అధ్యక్షుడు రాజారెడ్డి

పెనుమంట్ర: స్థానిక మండల తహసీల్దారు కార్యాలయానికి వెలగలేరు గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి కంప్యూటర్లను బహుకరించారు. గురువారం తహసీల్దారు అశోక్‌వర్మకు రూ.50 వేలు విలువ చేసే రెండు కంప్యూటర్లు, ప్రింటర్‌ను అందించారు. కార్యాలయంలో పాత కంప్యూటర్లు మొరాయిస్తుండడంతో వీటిని బహూకరించారు. కార్యాలయ అభివృద్ధికి సహకరించిన రాజారెడ్డిని తహసీల్దారు అశోక్‌వర్మ అభినందించారు.

ధనలక్ష్మికి జాతీయ పురస్కారం


పాలకొల్లు సెంట్రల్: పట్టణానికి చెందిన పులవర్తి ధనలక్ష్మి తెలుగు కవితల పోటీల్లో జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆర్యాణి సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళాసేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కవితల పోటీల్లో ఆమెకు పురస్కారం లభించింది. సెప్టెంబర్ 10న కరీంనగర్‌లో ఫిల్మ్ భవన్ వేదికగా ఆమె పురస్కారాన్ని అందుకోనున్నారు. పురస్కారానికి ఎంపికైన ధనలక్ష్మికి పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

చక్కని పనితనంతోనే ఉద్యోగులకు గుర్తింపు


అంగన్‌వాడీ టీచర్ స్వర్ణకుమారిని సత్కరిస్తున్న దృశ్యం

పోడూరు: చక్కని పనితనంతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ ఇందిర అన్నారు. వద్దిపర్రు శివారు చింతలగరువు అంగన్‌వాడీ కేంద్రం టీచర్ పి.స్వర్ణకుమారి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా గుమ్మలూరు సెక్టార్ ఆధ్వర్యంలో ఆమెను అంగన్‌వాడీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సీడీపీఓ ఇందిర, ఏసీడీపీఓ ఎస్.నాగరత్నం, ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి తదితరులు దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్‌గా స్వర్ణకుమారి ఎంతో మంది చిన్నారుల విద్యకు, క్రమశిక్షణకు మంచి పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎంఎస్ పద్మావతి, మోహన రాణి, తులసి పాల్గొన్నారు.

అనాథలకు సహాయం నిజమైన దైవత్వం


దొడ్డిపట్లలో దుస్తులు పంపిణీ చేస్తున్న అగాపే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పమ్మి లాజరు

యలమంచిలి: పేదలకు, ఆపదలో ఉన్న అన్నార్తులకు సహాయం చేయడంలోనే నిజమైన దైవత్వం ఉందని అగాపే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పమ్మి లాజరు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు పక్కన నివసిస్తున్న అనాథ పిల్లలకు, పేద వృద్ధులకు గురువారం ఆయన ట్రస్ట్ తరఫున దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి అనుభవిస్తే కాని తెలియదన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న దానిలో కొంతమేర సహాయం చేయాలని కోరారు. ట్రస్ట్ కార్యదర్శి పమ్మి తాతాజీ, కోశాధికారి పమ్మి లీలమ్మ, పాస్టర్లు మానుకొండ చిన్న, సీహెచ్ నాగరాజు, పి.ఎజ్రా పాల్గొన్నారు.

వినాయకచవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

పాలకొల్లు సెంట్రల్: గణపతి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి గురువారం తెలిపారు. ఈ నెల 19న నిర్వహించనున్న గణపతి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించకూడదని తెలిపారు. మండపాల ఏర్పాటుకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, విగ్రహాలు నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సమయంలో రూట్‌మ్యాప్ ముందుగానే నిర్ణయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేది లోపు మండపాల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

అక్క చెల్లెళ్లకు అండగా సీఎం జగన్


కొడమంచిలిలో రామాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


మాజీ మంత్రిశ్రీరంగనాథరాజుకు రాఖీ కడుతున్న కార్పొరేషన్ల డైరెక్టర్లు కృష్ణవేణి, అరుణ

పెనుగొండ/పెనుమంట్ర: రాష్ట్రంలో అక్కచెల్లెళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు తాడేపల్లి గూడెం, తూర్పుపాలెంలోని కార్యాలయాల్లో పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టి జ్ఞాపికలు అందించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను ఆర్థికంగా పరిపుష్టికల్పించి వారి అభ్యున్నతి ధ్యేయంగా వైఎస్సార్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. రాఖీ కట్టిన వారిలో శెట్టి బలిజ కార్పొరేషన్ డైరక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, ములపర్రు సొసైటీ చైర్మన్ యాండ్ర మంగాదేవి, ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిరా సీతారామ్, పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి ఉన్నారు.

ఆధ్యాత్మిక భావనతో మెలగాలి

పెనుగొండ: శాంతి,సమాజాభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కొడమంచిలి టి మెరకలో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని గురువారం ప్రారంభించారు. రామాలయాన్ని నిర్మించిన దళిత పెద్దలను అభినందించారు. త్వరలో పంచాయతీ నుంచి టీ మెరక వరకూ రహదారి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దళిత సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిర, ఆచంట సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఎంపీటీసీ సభ్యురాలుయల్లమెల్లి బేబీ రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండేటి రమేష్, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, సచివాలయ మండల కన్వీనరు టీఎస్‌డీచంద్రశేఖర్, సేవాదళ మండల అధ్యక్షుడు ఇంజేటి సుబ్బరాజు, కుసుమే నారాయణ మూర్తి పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

పెనుగొండ ఎంపీటీసీ సభ్యుడు నక్కా పద్మ శ్రీనివాస్, పంచాయతీ సభ్యుడు పూతినీడి శ్రీను కుటుంబాలను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పరామర్శించారు. ఆయా కుటుంబాల్లో ఇటీవలే వారి మాతృమూర్తులు మృతి చెందడంతో వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, సురేష్, ఆదిరెడ్డి సన్యాసిరావు, తిక్కిరెడ్డి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకంకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కళాశా లలో తెలుగు, మాథ్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంఎస్సీ ఆక్వాకల్చర్ సబ్జెక్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నా రు. పైన సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, డిగ్రీలో కనీసం 55 శాతం పైన మార్కులు కలిగి ఉండాలన్నారు. అదనపు అర్హతలుపీహెచ్‌డి, ఎన్‌ఈటీ, ఏపీ సెట్, బోధనలో అనుభవం కలిగి ఉండాలన్నారు. ఐసీటీ టూల్స్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో బోధించగలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌కి డిగ్రీ, డీటీపీ అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సెప్టెంబర్ ఆ లోపు కళాశాల కార్యాలయం నందు నేరుగా లేకపోతే మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్సులు తీసుకుని కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

నరసాపురం రూరల్: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యుత్ చార్జీలు, అధిక ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 22వ వార్డులో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాగాకు పూర్ణ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, కోరాడి పార్వతి, పొన్నాడ మల్లేసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రంగనాథరాజును కలిసిన నానాజీ


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు మొక్కను అందిస్తున్న డీసీసీబీ డైరెక్టరు నానాజీ

పెనుగొండ: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి విజయం సాధించడం ఖాయమని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజా మద్దతు ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలో డీసీసీబీ డైరెక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్య నాయుడు(నానాజీ), పలు గ్రామాలకు చెందిన బీసీ సంఘాల నాయకులు, వల్లూరు, ములపర్రులకు చెందిన పలు సంఘాల నాయకులు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, సొసైటీ అధ్యక్షురాలు యాండ్ర మంగా దేవి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, కర్రి వేణుబాబు, కుక్కల శ్రీను, దొంగ దుర్గా ప్రసాద్, కుడిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అనేక ప్రోత్సాహకాలు


సమావేశంలో మాట్లాడుతున్న మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి

యలమంచిలి: జగనన్న పాల వెల్లువ కేంద్రాలకు పాలు పోసే పాడి రైతులకు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలు అందజేస్తుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. మండలంలోని మేడపాడు రైతు భరోసా కేంద్రంలో గురువారం ఆయన పాడి రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాడి రైతులకు సబ్సిడీపై దాణా, గడ్డి విత్తనాలు ఇవ్వడమే కాకుండా వర్కింగ్ క్యాపిటల్ కింద సొసైటీల ద్వారా రూ.31 వేలు వడ్డీ లేని రుణాలు, సొసైటీల ద్వారానే పాడి పశువుల కొనుగోలుకు రూ.93 వేలు వడ్డీ లేని రుణాలు, డీఆర్‌డీఏ ద్వారా పాడి పశువులు కొనుగోలుకు రూ.లక్ష రుణం, పీఎంఈజీపీ పథకంలో రూ.3 లక్షలు నుంచి రూ.20 లక్షల వరకు 35 శాతం సబ్సిడీపై రుణాలు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పథకాల్లో రైతులు రుణాలు తీసుకుని పాడి పశువులను కొనుగోలు చేసి జగనన్న పాల వెల్లువ కేంద్రాలకు పాలు పోయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు గంధం సత్యకీర్తి, వెటర్నరీ అసిస్టెంట్ బళ్ల దుర్గా భవాని పాల్గొన్నారు.

టిడ్కో సముదాయంలో వీధి లైట్ల సౌకర్యం


టిడ్కో కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: టిడ్కో కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు హామీ ఇచ్చారు. పాలకొల్లు సమీపంలోని పెంకుళ్లపాడులో మునిసిపల్ సాధారణ నిధులు రూ.4.56 లక్షలతో ఏర్పాటు చేసిన 86 వీధిలైట్లను గురువారం రాత్రి ప్రసాదరాజు ప్రారంభించి మాట్లాడారు. ఈ ఏడాది చివరినాటికి టిడ్కో లబ్ధిదారులకు ప్లాట్‌లు మొత్తం అప్పగించనున్నట్లు ఆయన వెల్లడించారు. 2 వేల మందికి ప్లాట్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. వారం రోజుల క్రితం టిడ్కో కాలనీని సందర్శించినప్పుడు లబ్ధిదారులు వీధిలైట్ల సమస్య తన దృష్టికి తీసుకువచ్చారని, దీంతో తక్షణం వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులను కోరడంతో చర్యలు తీసుకున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, డీఈ సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల పరిశీలన


పెనుగొండ దేవ రహదారి విస్తరణ పనులు పర్యవేక్షిస్తున్న నాయకులు

పెనుగొండ: 20 సంవత్సరాలకు పైగా శిథిలావస్థకు చేరి నానావస్థలకు గురి చేస్తున్న పెనుగొండ దేవ రహదారికి నిధులు మంజూరు చేయించి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు అన్నారు. గురువారం పెనుగొండ దేవ రహదారి విస్తరణ పనులను దేవసర్పంచ్ నల్లూరి సత్యనారాయణతో కలిసి పర్యవేక్షించారు. గత ప్రభుత్వాలు కాలయాపన చేసి రహదారిని విస్మరించారని విమర్శించారు. ఏనాడు రహదారి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ప్రజలను మభ్య పెడుతూ కాలం గడిపారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు రూ.18 కోట్లు మంజూరు చేయించి పెనుగొండ దేవ రహదారి విస్తరణ, ఆచంట సిద్ధాంతం రహదారి పనులు సత్వరం చేపట్టేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఇప్పటికే పెనుగొండ దేవ రహదారిలో కల్వర్టు పనులు పూర్తి కావడంతో పాటు, పెనుగొండ, సోమరాజు చెరువు, దేవల్లో సీసీ రహదారి పూర్తి చేశారన్నారు. త్వరలోనే బీటీ రహదారి నిర్మాణం పూర్తవుతుందన్నారు. దీంతో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నిర్మాణం అనంతరం ఆర్టీసీ బస్సు తిరిగి పునః ప్రారంభించడానికి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ద్వారా కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కోట్ల శంకర్ పాల్గొన్నారు.

పసుపు కొమ్ములతో అలంకరణ

పెనుగొండ: రాఖీ పౌర్ణమి సందర్భంగా పెనుగొండ శాంతి నగర్ లోని పద్దాల వెంకమ్మ అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించారు. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కొమ్ములతో అలకంరించి పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాదవితరణ నిర్వహించారు.

నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు


స్టేషన్‌పేట చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: చెరువులు, నీటి వనరుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం పట్టణంలోని 30వ వార్డులో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా రూ1.16కోట్ల నిధులతో చేపట్టిన స్టేషన్‌పేట చెరువు పచ్చదనం, సుందరీకరణ అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగేళ్లల్లో వార్డులో సంక్షేమానికి సుమారు రూ14 కోట్లు, అభివృద్ధికి రూ.3.16 కోట్ల నిధులు ఖర్చు చేశామని ఆయన అన్నారు. పట్టణంలో నాలుగు ప్రధాన చెరువులు ఉన్నాయని వాటిలో ఒకటి మంచినీటి చెరువు కాగా మిగిలిన మూడు చెరువులు ఇతర ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నామన్నారు. ఈ చెరువులను ఆధునికీకరించాలన్న ఉద్దేశంతో ప్రధానమైన తాగునీటి చెరువు రూ.62 కోట్లతో సుందరీకరిస్తున్నాం. చెరువుల చుట్టూ రివిట్‌మెంట్, చెరువుగట్లను బలపర్చడం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కు, చుట్టూ ఫెన్సింగ్ వంటి వివిధ విభాగాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్ ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, కౌన్సిలర్ అడిదెల విజయ శ్యామల, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు పాల్గొన్నారు.